మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# డబుల్ బెడ్‌రూమ్ పనులను పరిశీలించిన కలెక్టర్


డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలన చేస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ

**గద్వాల, జనవరి 6 ప్రభాతవార్త :** సోమవారం దౌదర్‌పల్లి సమీపంలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి,లేఅవుట్ మ్యాప్,ప్రదేశ వివరాలు, నిర్మాణ పత్రాలు పరిశీలించారు. ఇళ్లను లోపల, బయట, పైకప్పు వరకు పూర్తిగా పరిశీలించి, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, సకాలంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు ఇళ్లను త్వరగా అందజేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రాథమిక వసతులైన నీటి సరఫరా, విద్యుత్ కనెక్షన్లు, డ్రైనేజ్ వ్యవస్థ,సెప్టిక్ ట్యాంకులు, పరిసరాల శుభ్రత, సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం గోనుపాడు గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మినారాయణ, నర్సింగ రావు, గద్వాల తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, విద్యుత్ శాఖ డిఇ లక్ష్మినాయక్, పంచాయతీ రాజ్ ఈ.ఈ రామ్ చందర్, ఇరిగేషన్ ఈఈ శ్రీధర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి జనవరి 06 ప్రభాతవార్త :** ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, సహా ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల సందర్భంగా అధికారుల చేత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మానస ఆధ్వర్యంలో అధికారులందరి చేత రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి నెలను జాతీయ రోడ్డు భద్రత మాసంగా ప్రకటించిన నేపథ్యంలో, ప్రతిరోజు రోడ్డు భద్రతపై విభిన్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించడమే కాకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని చెప్పారు. మనిషి జీవితం అనేది చాలా విలువైనదని హెల్మెట్ ధరించడం ద్వారా జీవితాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.


ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు

**జనవరి 8వ తేదీన బైక్ ర్యాలీ..** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు జనవరి 8వ తేదీన ఐ డి ఓ సి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ర్యాలీలో అధికారులు, యువత, ప్రజలు హెల్మెట్ ధరించి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిజ్ఞ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారం

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల,జనవరి 6 ప్రభాతవార్త :** ప్రజావాణికి 47దరఖాస్తుల స్వీకరణ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 47 మంది తమ సమస్యల పరిష్కరం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు లతో కలసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

# ప్రజావాణికి 35 ఫిర్యాదులు

**నారాయణపేటటౌన్,జనవరి 6 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్ర, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

# ప్రశాంత్ హోటల్‌కు నోటీసు

### బిర్యానీలో బొద్దింక రావడంపై అధికారుల తనిఖీ

### బిర్యానీతో పాటు పదార్థాల సేకరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 6 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ పట్టణంలోని హోటల్ ప్రశాంత్‌ను ఫుడ్ సేఫ్టీ అధికారుల బృందం సోమవారం తనిఖీ చేశారు. హోటల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తున్నారా లేదాని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా, చికెన్ బిర్యాని కొన్ని ముడి పదార్థాలను సేకరించడం జరిగింది. వీటిని నాణ్యత ప్రమాణాల కోసం స్టేట్ ఫుడ్ లాబరేటరీ పంపించినట్లు తెలిపారు. ఏమైనా కల్తీ నిర్ధారణ జరిగితే చట్టపరంగా క్రిమినల్ కేసు రిజిస్టర్ చేయడం జరుగుతుందన్నారు.అలాగే హోటల్లో అపరిశుభ్ర వాతావరణమునకై నోటీసు జారీ చేసి కేసు రిజిస్టర్ చేశారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.విజయ్ కుమార్, మహబూబ్‌నగర్ డిస్ట్రిక్ట్, శ్రీలత జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్, మనోజ్ కుమార్, ఇంచార్జ్ ఆఫీసర్ మరియు కరుణాకర్, అంజలయ్య ఆఫీస్ సబార్డినేట్ ఉన్నారు.


హోటల్లో తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

# ప్రజావాణికి 123 ఫిర్యాదులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 6 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 123 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

# నేటి నుంచి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన




మూడు రోజులపాటు నిర్వహణ
వేదిక కానున్న ఎస్‌వికెఎమ్, ఎన్‌ఎంఐఎంఎస్ పాఠశాల , ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు
జిల్లా కలెక్టర్ ప్రత్యేక పర్యవేక్షణ
రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి హాజరు కానున్న జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజ నరసింహ, అర్‌బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి,ఎంపిలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు


వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 6 ప్రభాతవార్త:** విద్యార్థులను విద్యార్థుల్లో శాస్త్ర.సాంకేతిక అంశాలపట్ల ఆసక్తి పెంపొందించడంలో పాటు నూతన ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించేందు కోసం రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను జనవరి 7,8,9 తేదీల్లో జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లో ఎస్‌వికెఎమ్, ఎన్‌ఎంఐఎంఎస్ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నారు. ఎన్ సి ఈ ఆర్.టి, ఎస్. సీ ఆర్ టీ ప్రతి ఏటా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థుల సృజనకు పదును పెట్టేలా దేశవ్యాప్తంగా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తోంది. ఒక్కోసారి ఒక్కో జిల్లాలో రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పిస్తారు. ఈ ఏడాది మహబూబ్‌నగర్‌కు అవకాశం దొరికింది. 14 ఏళ్ళ తర్వాత మళ్ళీ రాష్ట్ర వైజ్ఞానిక ప్రదర్శనలకు మహబూబ్‌నగర్ జిల్లా వేదిక కానుంది జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి ప్రత్యేక పర్యవేక్షణ వైజ్ఞానిక ప్రదర్శనకు జిల్లా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా గౌరవం ఇనుమడింపజేసే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వేదిక నిర్మాణం, రిజిస్ట్రేషన్, పార్కింగ్, భోజనాలు తయారి, పార్కింగ్, రవాణా, వసతి ప్రయోగాల కోసం అంశాల వారిగా గదుల కెటాయింపును అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు.

**33జిల్లాలు 2500 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు....**
రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలకు 33 జిల్లాల నుండి 2500 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు వస్తున్నారు. వీరికి ఏలోటు లేకుండా రవాణా వసతి ఏర్పాట్లను కల్పించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. ప్రతిరోజు 3500 మందికి సరిపడా వంటకాలను సిద్ధం చేస్తున్నారు. బాలురకు స్వామి నారాయణ్ గురుకుల పాఠశాలలో బాలికలకు బాలానగర్ కె.జి.బి.విలో వసతి కల్పించారు.

**ప్రధానమైన అంశాలు ఇవి**
వైజ్ఞానిక ప్రదర్శనలో 1. ఆహారం ఆరోగ్యం పరిశుభ్రత 2. రవాణా కమ్యూనికేషన్ 3. సహజ వ్యవసాయం 4. విపత్తుల నిర్వహణ 5. గణిత నమూనాలు ఆలోచనలు 6 వ్యర్థాల నిర్వహణ 7 వనరుల నిర్వహణ వంటి ప్రధాన అంశాలపై విద్యార్థులు ప్రయోగాలను ఏర్పాటు చేయనున్నారు.

**విద్యార్థుల సృజనకు మంచి అవకాశం..**
విద్యార్థుల్లోని సృజనాత్మక ఆలోచనలకు పదనుపెట్టేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగ పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సహకారం అందిస్తూ విద్యార్థి దశలోనే నూతన ఆవిష్కరణల రూపకల్పనకు అవకాశాలు కల్పిస్తున్నాయి. జాతీయ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ప్రదర్శనలకు పురస్కారాలు ఇవ్వడంతో పాటు విద్యార్థుల ఆవిష్కరణలకు మెరుగులు దిద్ది సమాజానికి అందించేందుకు శాస్త్ర సాంకేతిక నిపుణుల సహకారాన్ని అందిస్తున్నారు. ఇప్పటికే విద్యార్థుల ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా లభించాయి.

**హాజరుకానున్న మంత్రులు ..**
రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభ కార్యక్రమానికి హాజరు కానున్న జిల్లా ఇంఛార్జి మంత్రి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ, రాష్ట్ర అర్‌బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించేందుకు కోసం ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు.

# పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

### సింగోటంలో పాఠశాలను పునః ప్రారంభించిన మంత్రి జూపల్లి

**కొల్లాపూర్ జనవరి 6 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అందులో భాగంగా కొల్లాపూర్ నియోజక వర్గంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8 పాఠశాలలను గుర్తించి ప్రత్యేక వసతులను కల్పించి ఆయా పాఠశాలల బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం కొల్లాపూర్ మండల పరిధిలోని సింగోటం గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాలను మేజర్, మైనర్ రిపేర్లు చేయించి పాఠశాలను మంత్రి జూపల్లి పున ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులతో ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు కుటుంబమే పాఠశాలగా, వారి తల్లిదండ్రులే తొలి గురువులుగా పిల్లల అభ్యాసానికి కీలకమని, అందుకే తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా కార్యకలాపాల్లో పాల్గొనాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సింగోటంలో రూ. 40 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆధునీకరించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల భవనాలను పర్యాటక,సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన చర్చిద్దాం! విద్యార్థుల భవిష్యత్ కోసం! కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. విద్యార్థులు,వారి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. పిల్లల ఉన్నత చదువులు, వారి భవిష్యత్ కోసం ప్రభుత్వం పరంగా చేయాల్సింది ఎంటీ?, మీరేం చేయాలో సలహాలు సూచనలు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. విద్యార్థుతో మంత్రి ముచ్చటించారు. గణిత శాస్త్రంలో త్రిభుజ, వృత్త వైశాల్యాన్ని ఎట్లా కొలుస్తారని విద్యార్థులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్యా బోధన అందిస్తామని,ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి మౌలిక వసతులతో వీటిని తీర్చిదిద్దుతామని అన్నారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని చెప్పారు. తల్లిదండ్రుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో సీయం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రూ. 10 కోట్ల ప్రత్యేక అభివృద్ధి నిధుల్లో రూ. 8 కోట్లు విద్యాభివృద్ధికే కేటాయించినట్లు చెప్పారు. దేశ సంస్కృతి ధ్వంసమైందని, ప్రస్తుత సమాజంలో ఎన్నో పెడధోరణులను చూస్తున్నామని, వీటన్నింటికి ప్రధాన కారణమని మన సంస్కృతి ధ్వంసం కావడం, విలువలు నశించడమే అని అన్నారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవని, చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం, నడవడిక కూడా నేర్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అందరి ఆలోచన ధోరణులు మారాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఉద్ఘాటించారు. సమయపాలన, సరియైన ప్రణాళికలతో చదువుల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. సాంకేతికతను సక్రమ పద్ధతిలో వినియోగించుకోవాలని కోరారు.



విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

# పరిశ్రమల స్థాపనకు కావలసిన అనుమతులను జారీ చేయాలి

**వనపర్తి ప్రతినిధి జనవరి 06 ప్రభాతవార్త :** జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్ని అనుమతులను వేగంగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అధికారులు పరిశ్రమల స్థాపనకు కావలసిన అనుమతుల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 6(ఎస్సీ),9 (ఎస్టీ) యూనిట్లకు ఇన్వెస్ట్మెంట్ సబ్సిడీని మంజూరు చేయడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు కావలసిన అనుమతులను వేగంగా జారీ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) కార్యక్రమం కింద జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులను ఇందులో ఎన్రోల్మెంట్ చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా, ఇందులో జిల్లాలోని పరిశ్రమలను సైతం ఎన్రోల్మెంటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంపై యువతలో అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి ఎగుమతుల ప్రమోషన్ కమిటీ ( డిఎల్‌ఈపిసి ) గురించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద జిల్లా నుంచి ఎగుమతులు చేసే ఉత్పత్తులకు సంబంధించి కార్యచరణను ఆమోదించడం జరిగిందన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**అన్ని పోలింగ్ బూతుల్లో తుది ఓటర్ జాబితా ప్రచురణ**
ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్‌ఎస్‌ఆర్ 2025 లో భాగంగా అన్ని పోలింగ్ బూతుల్లో తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఎస్ ఆర్ 2025 తుది ఓటరు జాబితా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగింది, అందరికి జాబితా ఇవ్వడం జరిగింది.సాఫ్ట్ హార్డ్ కాపీ లను ఇవ్వడమైనది. కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఎస్ ఆర్ 2025లో భాగంగా అన్ని పోలింగ్ బూతుల్లో తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. తుది జాబితా ప్రకారం వనపర్తి నియోజకవర్గం లో మొత్తం2,75,059ఉన్నట్లు, వారిలో మహిళా ఓటర్లు 1,39,008 కాగా, పురుషులు 1,36,047 ఉన్నట్లు, ఇతరులు 4 ఉన్నట్లుగా తెలిపారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తుది ఓటర్ జాబితాను అందజేయడం జరిగిందన్నారు. 18 ఏళ్లు నిండిన కొత్త ఓటర్లను నమోదు చేయడంలో, చనిపోయిన వారు డూప్లికేట్ ఓట్లను తొలగించడంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి...**
ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యంతో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించటంలో అధికారులు –మిగతా2లో..

# సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్టు

### ఆన్లైన్ ధనిలోన్ యాప్‌ల ద్వారా రూ.2కోట్లు కాజేశారు

### సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్


నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు

**వనపర్తి క్రైమ్ జనవరి 6 ప్రభాతవార్త :** ఆన్లైన్ ద్వారా ధని యాప్ పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు అమాయకులకు ఫోన్లు చేసి మీకు లోన్ సాంక్షన్ అయ్యిందని ఇన్స్యూరెన్స్, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కోట్ల రూపాయలు టోకరా పెట్టారు. సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విలేకరుల సమావేశంలో సైబర్ క్రైమ్ వివలాలు వెల్లడించారు. వనపర్తి పట్టణానికి చెందిన తోగుట రాజు, గత నెల 17 వ తేదీన మధ్యాహ్నం 12:48 గంటల సమయంలో రాజు అనే వ్యక్తి ఫేస్బుక్ చూస్తుండగా, ధని ఫైనాన్స్ లోన్ యాప్ ప్రకటనల పేజీను టచ్ చేయగా అతనికి ఒక అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి మేము ధని ఫైనాన్స్ నుంచి మాట్లాడుతున్నాము మీకు ఏమైనా లోని కావాలనా అని అడగగా అందుకు అతను 3 లక్షల రూపాయలు కావలెను అన్నాడు. మూడు లక్షల లోను ఇస్తాము దానికి ప్రతి నెల 8,860 రూపాయలు చెల్లించాలని ఫైబర్ నేరగాళ్లు చెప్పారు. ఈ విధంగా 36 నెలలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కొద్దిసేపటికి స్కానర్ పంపియగా అతని కొడుకు టి. అంవింద్ ఫోన్ పే నుండి ఇన్సూరెన్స్ కొరకు అని మొదటగా 6,850/-లు ధర్మేంద్ర కుమార్ పేరు పై స్కానర్ ద్వారా పంపించాడు, మరికొద్ది సేపటికి 8,860/- రూపాయలు పైన ఉన్న స్కానర్ కు పంపించారు, దానికి ఒక ఐడి నెంబర్ వచ్చింది, ఈ మొత్తం రాత్రి వరకు అకౌంట్ లో జమ అవుతుందని. రాత్రి వరకు వేచి చూసిన తర్వాత అకౌంట్ లోకి ఎలాంటి లోని డబ్బు రాలేదని గ్రహించిన అతను 8:30 గం ల సమయంలో సైబర్ నేరగాళ్లకు ఫోన్ చేస్తే ఎలాంటి సమాధానం లేదు. మరుసటి రోజు ఉదయం 10 గం. లకు సైబర్ నేరగాళ్లకు ఫోన్ చేయగా మీరు మరికొన్ని డబ్బులు వేయమన్నారు. వెంటనే బాధితునికి అనుమానం వచ్చి తదుపరి డబ్బులు కట్టలేదు. ఈ ఆన్లైన్ మోసం వలన వారు మోసపోయిన మొత్తం డబ్బులు 15,710/- రూపాయలు,మొదట వారు ఎన్సిఆర్పి (1930) నందు రిపోర్ట్ చేసి, డిసెంబర్ 21న వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి మోసం చేసిన తెలియని వ్యక్తి పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. సదరు వనపర్తి పోలీసు వారు ఎఫ్ఐఆర్ నెంబర్ : 341/2024 యు/ఎస్ 318 (4) బిఎన్ఎస్ ,సెక్ 66 (డి) ఐటి ఆక్ట్ , సదరు ముద్ర, ధనిలోని యాప్‌ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఈ ఫిర్యాదుల విచారణలో భాగంగా వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, షికా గోయల్, డిసిపి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్, అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పి ఎన్‌బి. రత్నం, ఎస్పైపి రవి ప్రకాష్, వనపర్తి సిఐపి కృష్ణ అయ్య, వనపర్తి టౌన్ ఎస్పైపి శ్రీహరి ప్రసాద్ , జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో, జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి ఆదివారం 35 మంది సైబర్ నేరస్తులను గుర్తించినట్లు ఎస్పి తెలిపారు, వారిలో 7 మందిని ఆరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. మీడియా సమావేశంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ,వీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరా రావ్, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం, డిసిఆర్బి డిఎస్పీ, ఉమా మహేశ్వర రావ్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్ వనపర్తి సీఐ, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలి

**అమరచింత జనవరి 6 ప్రభాతవార్త:** అమరచింత మండలానికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం వనపర్తి జిల్లా అదన కలెక్టర్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ సహకార పరపతి సంఘం జిల్లా అధికారి ప్రసాద్‌రావును అమరచింత మండలం మాజీ ఎంపిటిసి తిరుమలేష్, హరీష్ నాయక్ ,రాకేష్ గౌడ్ ,బాలరాజు ,శ్రీనివాసులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి తిరుమలేష్ మాట్లాడుతూ, అమరచింత మండలంలోని 14 గ్రామపంచాయతీలలో 40 వేల జనాభా ఉన్న అందులో 10 వేలు రైతు కుటుంబాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వ్యవసాయ సహకార పరపతి సంఘం గతంలో అమరచింతలో ఉన్న రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్ల అమరచింతలో ఉన్న వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని ఆత్మకూర్ కు తరలించడం వల్ల అమరచింత మండల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మక్తల్ ఎమ్మెల్యే, డాక్టర్ వాకిటి స్పందించి అమరచింతలో నూతన వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## ఇరుముడితో తిరుమలకు బయలుదేరిన స్వాములు

**ఇటిక్యాల, జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి, కొండపేట, యాక్తాపురం గ్రామాలకు చెందిన వెంకటేశ్వర స్వామి మాలాధారణ ధరించిన స్వాములు మండల పరిధిలో గల బీచుపల్లి కోదండ రామాలయంలో పూజలు నిర్వహించి ఇరుముడి కార్యక్రమం చేపట్టారు. వెంకటేశ్వర స్వామి మాలాధారణ ధరించిన స్వాములు 41 రోజులు మండల దీక్షతో సోమవారం ఇరుముడి కట్టుకొని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్వాములఇరుముడి కార్యక్రమానికి వచ్చిన కుటుంబ సభ్యులు భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు చేసినట్లు స్వాములు. ఆలయ మేనేజర్ సురేంద్ర రాజు తెలిపారు.

## రాష్ట్రస్థాయి గోల్డ్ మెడల్ సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు

**తెలకపల్లి, జనవరి 6 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. శివకుమార్ ఆదివారం హైదరాబాదులోని గచ్చిబౌలిలో నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 05 కిలోమీటర్ల నడక పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని, హ్యామర్ త్రోలో రజత పతకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కే.లక్ష్మారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా బంగారు పతకాన్ని సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం. శివ కుమార్‌ని కరస్పాండెంట్, ప్రిన్సిపల్స్, మండల ప్రజలు, అధికారులు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే.కార్తీక్ కుమార్, ఉపాధ్యాయులు ఎండి పాషా, కిషోర్, మహారాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి హోమంలో పాల్గొన్న దుష్యంత్ రెడ్డి

**నవాబుపేట,జనవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మహిమాన్విత మైసమ్మ ఆలయంలో సోమవారం మాజీ డిసిసి అధికార ప్రతినిధి మైసమ్మ ఆలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి మరియు డైరెక్టర్లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు పాల్గొని ఆలయ పూజారి హోమం జరిపించారు. ప్రజలను సుఖశాంతులతో జీవించేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని దుశ్యంత్‌రెడ్డి కోరుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుల మండల కాంగ్రెస్ నాయకులు నీరటి రామచంద్రయ్య మార్కెట్ చైర్మన్ హర లింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, భూపాల్ రెడ్డి, నవాజ్ రెడ్డి, బ్యాగరి, కూచూరు నాయకులు సురేష్ ,సంతోష్ ,బక్క బాలయ్య, నీలియ నాయక్, కొనింటి బాలయ్య, ఆలయ ఈఓ మదన్ తోపాటు ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కళామండలి రథయాత్రను విజయవంతం చేద్దాం

**నారాయణపేట టౌన్, జనవరి 6 ప్రభాతవార్త:** వేయి గొంతులు లక్ష డప్పులు కళామండలి రథ యాత్రను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ , ప్రజాసంఘాల నాయకులు అన్నారు. సోమ వారం నారాయణపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆగస్టు1 వ తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను ఆయా రాష్ట్రాల్లో అమలు పరచుకోవచ్చని తేల్చి చెప్పింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఆగస్టు ఒకటో తేదీ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తర్వాత నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిన్ను అసెంబ్లీ సాక్షిగా అన్ని రాష్ట్రాల కంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని అవసరమైతే ఆర్డినెన్స్ తీసుకొచ్చి అయినా అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు ఐదు నెలలు అయినా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ అమలు కాలేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు పరచుకోవడానికి హైదరాబాద్ నడిబొడ్డున ఫిబ్రవరి 7వ తేదీన అంబేద్కర్ సచివాలయం ముందు భారీ ఎత్తున చేపట్టబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాటకన్నా, పాట డబ్బు దరువులు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిసె వెంకటయ్య మాదిగ, చంటి మాదిగ, రమేష్ మాదిగ, దుబాయ్ కృష్ణ మాదిగ, చల్లా వెంకటేష్, డి.రవి మాదిగ, టి.మాధవ్, నారాయణ, హనుమంతు,నరేందర్, సి.హన్మంతు తాయప్పతో బాటు తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి : ట్రాఫిక్ సీఐ

**మహబూబ్‌నగర్, జనవరి6 ప్రభాతవార్త:** "ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్‌రెడ్డి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా, జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంతు రెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది మహబూబ్ నగర్ న్యూ బస్టాండ్ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ కట్టుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం" అని చెప్పారు. అంతేకాక, నిబంధనలు పాటించేవారు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించగలరని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని,అలాగే చిన్నారులు, పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వాహనదారులు, ప్రయాణీకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు అభినందనలు

**మక్తల్, జనవరి 6 ప్రభాతవార్త:** ఇటీవల మక్తల్ పట్టణంలో జరిగిన షూటింగ్ బాల్ పోటీల్లో ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సంగం బండ ఎస్సీ గురుకుల పాఠశాల విద్యార్థులు వైష్ణవి, నవ్య శ్రీ, మేఘ వర్ష, అరుణ, రేణుక, తేజస్విని, భవిత, ఐశ్వర్యలను పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, కోచ్ బి.గోపాలం ఆధ్వర్యంలో సోమవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన పాఠశాలకు చెందిన విద్యార్థులను కూడా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పిఈటి శ్రీలత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**రాజాపూర్, జనవరి 6 ప్రభాతవార్త :** మండలం దొండ్లపల్లి గ్రామపంచాయితీలో కుర్వ మల్లయ్య (55) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ లింగం, శ్రీధర్, వంశీకృష్ణ, శశిధర్, రామస్వామి, సిద్ది జంగయ్య, కుర్వ ఆంజనేయులు, కుర్వ కేషన్న,కుర్వ చిన్న బాలస్వామి, కుర్వమల్లయ్య గ్రామస్తులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 6 ప్రభాతవార్త:** ఏఆర్ కానిస్టేబుల్ వెంకటేష్ అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి జైలుకి వెళ్లి, ఖైదీని కోర్టులో హాజరు పరచి, తిరిగి ఆ ఖైదీని జైలుకు అప్పగించి, బయటకు వస్తున్న తరుణంలో 3274 పీసీ నెంబర్ గల కానిస్టేబుల్ వెంకటేష్ (50) ఛాతీలో నొప్పి రావడంతో అకస్మాత్తుగా కింద పడిపోయాడు. పక్కనే ఉన్న మరో కానిస్టేబుల్ మిగతా సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్ళగా,చికిత్స పొందుతూ మరణించారు. వెంకటేష్ 2005లో పోలీసు విధుల లో జాయిన్ అయ్యి7,10 బెటాలియన్‌లో విధులు నిర్వహించి, 2020 నందు ఏఆర్‌కి కన్వర్షన్‌లో వచ్చాడు. ఇతని స్వగ్రామం, మండలం చిన్న చింతకుంట, భార్య ఒక కొడుకు, కూతురు ఉన్నారు. **ఎస్పీ జానకి సంతాపం....** విధుల్లో అకస్మాత్తుగా మరణించిన కానిస్టేబుల్ వెంకటేష్ మృతికి జిల్లా ఎస్పీ జానకి తీవ్ర సంతాపం ప్రకటిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ఆమె ప్రకటించారు.

## విద్యార్థి విజయోత్సవ సభను విజయవంతం చేయండి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి6 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీలో జనవరి 8న నిర్వహించే విద్యార్థి విజయోత్సవ సభను జయప్రదం చేయాలని పియు జెఏసి చైర్మన్ బత్తిని రాము విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం లా, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేయడం సంతోషకరమన్నారు. ఇదంతా విద్యార్థుల విజయంగా భావిస్తూ విద్యార్థి విజయోత్సవ సభను బుధవారం యూనివర్సిటీ వేదికగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్‌నగర్ శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొ॥ జీఎన్ శ్రీనివాస్, ఇతర అధికారులు హాజరవుతున్నారని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ పియు అధ్యక్షుడు వంశీ కుమార్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్ మాదిగ పియు అధ్యక్షుడు మీసాల గణేష్ మాదిగ, ఎస్ఎఫ్ఐ పియు నాయకులు నరేందర్, అంజి, శివ, నరేష్ సుభాష్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి రైతుల గురించి మాట్లాడడం సిగ్గుచేటు

■ కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి


సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఆత్మకూరు జనవరి 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసాను చెల్లించేందుకు చర్యలు చేపట్టిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ విషయంలో రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి రైతుల గురించి మాట్లాడడం సిగ్గుచేటైన విషయమని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందని అందులో భాగంగానే రైతులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ఎకరాకు 12 వేల రూపాయలు చెల్లించాలని తీర్మానం చేశారని ఇందుకుగాను మాజీమంత్రి ఆక్షేపణ వెలిబుచ్చడం సరికాదన్నారు అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12,000 చెల్లించేందుకు ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదించినప్పటికీ ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు మాత్రం అవాకులు చివాకులు పేలడం ఎంతవరకు సమంజసం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష పార్టీలు గుర్తించి ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఎరువులను విత్తనాలను సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఇప్పటి నుంచే చర్యలు ముమ్మరంగా చేపట్టిందని ఎందుకుగాను రైతులు ప్రభుత్వానికి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వారిలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ మండలఅధ్యక్షులు రహమతుల్లా, మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ,ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కిసాన్ సెల్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు వెంకటన్న ,నాగేశ్వర్,మనివర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు,గడ్డం శ్రీనివాస్ యాదవ్ తదితరులతోపాటుగాపలువురునాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి


రైతు డిమాండ్స్ డే ధర్నా పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

**అమరచింత జనవరి 6 ప్రభాతవార్త:** జస్టిస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పిం చాలని సిఫార్సు చేసిన అమలు చేయడం లేదని అఖిలభారత ఐక్య రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న అన్నారు. ఈనెల 9న ఇండియా రైతు డిమాండ్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాకు సంబంధించిన పోస్టర్ ను సోమ వారం అమరచింత మండలంలోని కృష్ణం పల్లి గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, కేరాజన్న మాట్లాడుతూ, తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం రైతులకు క్వింటాలుకు 500 బోనస్ తెలుస్తుందని అలాగే రైతులు పండించిన వివిధ పంటలకు ప్రభుత్వం 500 ఇవ్వాలని అలాగే చెరుకు రైతులకు క్వింటాలుకు 1000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా ఏకధాటిగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసిన ఇప్పట ివరకు రైతులకు ఇంకా రుణమాఫీ అందలేదని ఆయన అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని అలాగే రైతు లకు రైతు భరోసా ఎకరాకు 7500 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం 9న వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర రైతుల మహా ధర్నా నిర్వహిస్తున్నామని ఈ ధర్నాకు జిల్లాలోని రైతులు భారీగా హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య బాలస్వామి, చింతలయ్య, హుస్సేన్ ,బాలస్వామి, గోపాల్ నాయక్ ,రాము నాయక్, కురుమన్న, మహమ్మద్ ,బి రాజు,ముకుంద,సత్య రెడ్డి ,సుదర్శన్ పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువాలి



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న గంట కవితా దేవి

**గద్వాల జనవరి 6 ప్రభాతవార్త:** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి విద్యార్థుల కు సూచనలు చేశారు. హెల్పింగ్ హాండ్స్‌వారి మెటీరియల్ పంపిణి లో బాగంగా సోమవారం ధరూరు మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి కార్యక్రం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యతిథిగా జిల్లా న్యాయసేవా అధికారి గంటా కవిత హాజరై వారి చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థులకు మెటీరియల్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గద్వాల తాలూకాలో మొట్టమొదటి సారి హెల్పింగ్ హేండ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఇంత పెద్ద మొత్తంలో మెటీరియల్ ను తయారు చేసి తాలూకాలోని అన్ని ఉన్నత పాఠశాలలోన 3000 మంది 10వ తరగతి గ్రామీణ విద్యార్థులకు పంపిణి చేయడంచాల గర్వించదగిన విషయం అని తెలియజేస్తూ ట్రస్ట్ వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.అదేవిధంగా విద్యార్థులందురు కూడాఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని క్రమశిక్షణ ,పట్టుదలతో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను మంచిగా చదివి మార్చిలో జరుగబోయో పరీక్షలను వ్రాసి 10/10 మార్కులు సాదించి మీ తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, మీరు చదివిన పాఠశాలకు మంచి పేరు తెచ్చి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశ్వీరదించారు. అలాగే ట్రస్ట్ వ్యవస్థాపకులు సీమల రత్నాసింహా రెడ్డి మాట్లాడుతూ గవర్నమెంట్ పాఠశాలలో చదుకునే పేద విద్యార్థులకు మావంతు సహాయం చేసి తాలూకాను విద్యలో ముందుంచాలనే ఉదేశ్యంతో విద్యార్థులకు సులభంగా అర్థం చేసుకోవడానికి ఈ మెటీరియల్ ను తయారు చేసి పంపిణి చేయడం జరుగుతుంది అని ఈ మెటీరియల్ పంపిణి కార్యక్రమునకు సహకరించిన విద్యాశాఖవారికి, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ఎంఈఓ రవీంద్రబాబు మాట్లాడుతూ మర్చి 20 వ తారీకు నుండి 10 వ తరగతి పరీక్షలు మొదలవుతున్నాయి కాబట్టి హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ వారు తయారు చేసి పిల్లలకు ఈ సమయంలో అందజేడం చాలా ఉపయోగపడుతుందని తెలుపుతూ ట్రస్ట్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యకమంలో జిల్లా న్యాయసేవా అధికారి గంటా కవిత, ఎంఈఓ రవీంద్ర బాబు,ఎం ఆర్ ఓ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి


ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**వనపర్తి క్రైమ్ జనవరి 6 ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత 28 రోజుల నుంచి నిరసన దీక్షలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ని కలిసి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం ఆది మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబివి పాఠశాలలో సిబ్బంది లేక పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. విద్యారంగంలో ఎంతో గొప్ప సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే అధికారుల పని ప్రభుత్వపని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెబాట పట్టడంతో విద్యావ్యవస్థ కుంటుపడుతుందని అన్నారు. గతంలో ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రేషన్ చేస్తామని చెప్పిన మాటలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తుకు లేవ అని ప్రశ్నించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో కలిసి ప్రభుత్వం చర్యలు సఫలంగా జరిపి వారిని విధుల్లోకి చేరే విధంగా ప్రభుత్వ చోరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 28 రోజులుగా సమ్మెకు చేస్తుండడంతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థుల చదువు కుంటుబడిందని ప్రస్తుతం పరీక్షల సమయం విద్యార్థులకు రివిజన్ చేయాల్సిన సందర్భంలో ప్రాక్టికల్స్ షెడ్యూలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వారితో చర్చలు జరపడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతుందని అన్నారు. తక్షణమే వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించి విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వంతగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలకు కార్యచరణ ప్రకటించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ జిల్లా కమిటీ సభ్యులు మొగిలి, భరత్, చందు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలనాథ స్వామి ఆలయంలో చోరీ

**చిన్నంబావి జనవరి 6 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద దగడ గ్రామంలో పురాతన తిరుమలనాథ స్వామి ఆలయంలో పట్టపగలు చోరీ జరిగింది. నిత్యం పూజలు నిర్వహించే ఆలయ పూజారి ఉత్పల నరసింహాచార్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఆలయంలో బంగారం గొలుసులు, మరి కొన్ని పంచలోహ వస్తువులు చోరీకి గురైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి సంఘటనపై దర్యాప్తు చేపడతామని స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో 108 వాహనం

**చిన్నంబావి, జనవరి 6 ప్రభాతవార్త:** సంవత్సరాల తరబడి వైద్య సేవలకు నోచుకోని ఏటిగడ్డ ప్రాంతం అయిన చిన్నంబావి మండలానికి పదేళ్ల పోరాటానికి ఫలితం దక్కింది. అసలే కొత్త మండలం వైద్యసేవలు అంతంతే,సుదూర ప్రాంతాలైన కొల్లాపూర్, వనపర్తి,కర్నూల్, మహబూబ్నగర్,నాగర్ కర్నూల్ లాంటి ప్రాంతాలకు వైద్య సేవల నిమిత్తం నిత్యం పరిగెత్తే మండల ప్రజలకుఅంబులెన్స్ వాహనం కేటాయించాలని పలు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూవినతి పత్రాలు మరియు ఆందోళనలు చేపట్టాయి.ఇటీవల అత్యవసర వైద్య సేవల నిమిత్తం చిన్నంబావి మండల కేంద్రానికి నూతన 108 అంబులెన్స్ మంజూరు కావడం జరిగింది. అంబులెన్సును మంత్రి జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ లో ప్రారంభించారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.గత నెలరోజులుగా చిన్నంబావి మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల ప్రజలకు నూతన 108 వాహనం అందుబాటులో ఉందని వైద్యాధికారులు తెలియజేశారు. అంబులెన్స్‌ను వైద్య సేవల నిమిత్తం మండల ప్రజలు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు.

# మధ్యవర్తుల ప్రమేయం వద్దు

● పోలీసు సేవలను స్వేచ్ఛగా వినియోగించుకోండి

● ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 6 ప్రభాతవార్త:** పోలీసులను కలవడానికి పోలీసు శాఖ నుంచి సేవలు పొందేందుకు మధ్యవర్తుల ప్రమేయం తీసుకోవద్దని స్వేచ్ఛగా ప్రతి ఒక్కరూ జిల్లా అధికారులను పోలీసులను కలిసి సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ జానకి సూచించారు. జిల్లా ఎస్పీ డి.జానకి ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 15 అర్జీలను స్వీకరించారు.తక్షణమే సంబంధిత ఎస్ఐ,సిఐ మరియు డీఎస్పీలతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యల స్థితిని సమీక్షించి, పరిష్కారానికి అవసరమైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలు ఎలాంటిభయాందోళనలు లేకుండా, మధ్యవర్తులు లేకుండా పోలీసుసేవలను స్వేచ్ఛగావినియో గించుకోవాలని,వారిసమస్యలను చట్టప్రకారం పరిష్కరించుకోవాలని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ముందుకు సాగడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.


వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ జానకి

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే 96.75 శాతం పూర్తి

**ఇటిక్యాల, జనవరి6 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైనవారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలోనే ప్రజాపాలన పేరుమీద దరఖాస్తులను ఆహ్వానించింది.ఆ దరఖాస్తుల్లో రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, మహాలక్ష్మి. గృహజ్యోతి తదితర పథకాల కోసం ప్రజల నుండి దరఖాస్తులను ఆహ్వానించింది.అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ఇందిరమ్మఇండ్లను మంజూరు చేసేందుకు గాను ప్రజాపాలనలో ఆన్లైన్లో నమోదైన ఇందిరమ్మ ఇండ్ల సర్వే కోసం గత నెల నుండి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తుండగా సోమవారం నాటికి 96. 75 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్ తెలిపారు. మిగిలి ఉన్న మరో 4 శాతం వలసలు. ప్రైవేటు ఉద్యోగరీత్యా పట్టణాలకు వెళ్లిపోవడంతో వారి సర్వే చేయడానికి ఇబ్బందులు ఉన్నాయని అంతేకాక కాలు స్థలాలు లేక.ప్రభుత్వం ప్లాట్లు మంజూరు చేసిన వాటికి ప్లాట్ల నంబరు సక్రమంగా లేకపోవడంతోఅలాంటి వారిసర్వేకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎంపీడీవో తెలిపారు. అంతే కాక తన పరిధిలో ఉన్న 5శాతం సూపర్ చెక్ ద్వారా ఇంది రమ్మ ఇండ్ల సర్వేను ఆయన నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సూపర్ చెక్ ద్వారాఇందిరమ్మండ్ల సర్వేనుఉదండాపురం. వావిలాల. శనగపల్లి.షాబాద్. చాగాపురం గ్రామాలలోసూపర్‌చెక్ సర్వేను ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహిద్దిన్ నిర్వహించారు.

## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**మహమ్మదాబాద్, జనవరి6 ప్రభాతవార్త :** మండల పరిధిలో ఆయా గ్రామాలలో నాటు వేసిన వరి పంటలను వ్యవసాయ అధికారి నరేందర్ పరిశీలించి వరిలో నష్టం కలిగించే కాండం తొలుచు పురుగు నివారణ మార్గాలు రైతులకు తెలియజేశారు. కాండం భాగాన్ని తీని వేసి నందున మొక్కకు సరిపడ పోషక పదార్థాలు అందక తెల్ల కంకి గా మారి తాలు గింజలు ఏర్పడతాయి. పిలక దశ కంటే కంకి దశలో ఈ పురుగు నష్టం అధికంగా ఉంటుంది. కాండం తొలుచు పురుగు పంట యొక్క ప్రారంభదశలోకనిపిస్తుంది.వరి పంటను నష్టపరిచే పురుగులలో కాండం తొలుచు పురుగు నారు మడి నుండి వరి ఈనె దశ వరకు పంటను ఆశించి నష్టాన్ని కలిగిస్తుంది. నారు మడి దశలో మొక్క మువ్వ లోనికి ఈ గొంగళి పురుగు రంధ్రాలు చేసుకొని లోపలికి చొచ్చుకుపోతుంది. మువ్వను తినడం వలన మువ్వగోధుమ రంగులోనికి మారి మెలికలు తిరిగి ఎండి పోతాయి .ఈ మువ్వను చేతి తో పీకితే సులభంగా వస్తాయి .దీనిప్రభావము వలన మొక్కలు అధికంగా చనిపోతాయి. కాండం భాగాన్ని తీని వేసి నందున మొక్కకు సరిపడ పోషక పదార్థాలు అందక తెల్లకంకిగా మారి తాలు గింజలు ఏర్పడతాయి. పిలక దశ కంటే కంకి దశలో ఈ పురుగు నష్టం అధికంగా ఉంటుంది.కాండం తొలుచు పురుగు పంట ప్రారంభ దశలో కనిపిస్తుంది, ఇది మొత్తం పంట నాణ్యత దిగుబడిని ప్రభావితం చేస్తుంది. కాండం తొలుచు పురుగులు గోధుమ రంగు గుడ్లను చాలా వరకు ఆకు ఉపరితలంపై 1580 ద్రవ్యరాశిలో వదిలేస్తాయి.ముఖ్యంగా ఈ పురుగు ఉధృతి యాసంగి వరిలో అధికంగా ఉంటుంది. పిలక దశలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4జి, 8కిలోలు, లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0,4జి గుళికలు4 కిలోలు పలుచగా నీటిని కట్టి వేయాలి. ఎకరానికి 3 లింగాకర్షక బుట్టలను అమర్చి వారానికి బుట్టకు 25 లేదా అంతకు మించి మగ రెక్కలు పురుగులు పడినట్లైతే పురుగుమందులు పిచికారిచేయాలి. మాస్ ట్రాపింగ్ పద్ధతి ప్రకారం ఎకారినిక 8 లింగాకర్షక బుట్టలను అమర్చటం ద్వారా ఈపురుగును నివారించవచ్చు అని రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు నరసింహారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి నికిత పాల్గొన్నారు.

## ఉచిత గృహ కుట్టు మిషన్ల పంపిణీ

**గద్వాల జనవరి 6 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా శిక్షణ పూర్తి చేసిన పేద నిరుద్యోగులైన, అర్హులైన క్రైస్తవ మైనారిటీ మహిళలకు "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" కింద ఉచిత గృహ కుట్టు మిషన్లను అందజేయనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.పి రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. టిజిసిఎంఎఫ్‌సి, ప్రభుత్వ సంస్థ ద్వారా టైలరింగ్ కోర్స్ లో నైపుణ్యాలను స్వయం ప్రతిపత్తితో పెంచుకునే ఉద్దేశంతో టిహెచ్‌ఒబిఎంఎంఎస్ వెబ్ పోర్టల్ ద్వారా క్రైస్తవ మైనారిటీ మహిళలు తమ దరఖాస్తు ఫారంలను వెబ్సైట్ నందు ఈనెల 6 నుండి 20వ తేదీ సాయంత్రం 5.00గం. వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు యొక్క ఒక హార్డ్ కాపీని అవసరమైన పత్రాలతో పాటు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరారు. క్రైస్తవ మైనారిటీ కమ్యూనిటీకి చెందిన నిరుద్యోగ మహిళలు,విడాకులు పొందినవారు ,వితంతువులు, అనాథలు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కనీస విద్యార్హత 5 వ తరగతి చదివి ఉండాలని, తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు,వయోపరిమితి 18 నుండి 55 సంవత్సరాలు (ఓటర్ ఐడి కార్డు) కలవారు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షలు ఉండాలని, ప్రభుత్వం ద్వారా టిజిసిఎంఎఫ్‌సి టైలరింగ్ కోర్సులో శిక్షణ ధ్రువీకరణ పత్రం ఈ పథకానికి అర్హత అని తెలిపారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు, ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.గత ఐదు సంవత్సరాలుగా టిహెచ్‌ఎంఎఫ్‌సి నుండి ఆర్థిక సహాయం పొందలేదని దరఖాస్తుదారుడు స్వీయ ప్రకటన ఇవ్వాలనీ,ఇతర వివరములకు సెల్ నెంబర్ 70130 32567 సంప్రదించగలరని ఆయన తెలియజేశారు.

## చైనా మాంజా నిషేధం

**గద్వాల జనవరి 6 ప్రభాతవార్త:** నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో చైనా మాంజ పై నిషేధం విధించడం జరిగిందని, జిల్లా లో ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, చైనా మాంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజను ఉపయోగించిగాలి పటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు. అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేదించాం అని ఎస్పి తెలిపారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమే చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు,రూ.10 వేలజరిమానా కూడా వుంటుంది, ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## ఏడాది గడిచిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదు

**- భూత్పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బస్వరాజ్‌గౌడ్**

**భూత్పూర్, జనవరి6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు,రైతుల్ని మోసం చేసిందని బీఆర్ఎస్ భూత్పూర్ మండల పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ విమర్శించారు.ఆరు గ్యారంటీలంటూ ప్రజల్ని నమ్మించి మోసం చేసి అందలమెక్కారని అన్నారు.ఏడాది గడుస్తున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయలేక పోయిందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామా రావు(కేటీఆర్) పిలుపు మేరకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సోమవారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో నల్ల బాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.భూత్పూర్ చౌరస్తా నుంచి పట్టణ శివారు వరకు ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్యారం టీలను బొందపెట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి పార్టీ మండల అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలు,రైతులను నిలువునా మోసం చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మొల్గర నర్సింహులు గౌడ్,సత్తూర్ చంద్ర శేఖర్‌గౌడ్,మనెమోని సత్యనారాయణ,మేకల సత్యనారాయణ,గడ్డం యాదయ్య,గడ్డం ప్రేమ్,గడ్డం రాములు,సత్తూర్ సురేష్‌గౌడ్,రాముర్ాథోడ్,బోలవెంకట్రాములు,బోయినికృష్ణయ్య,రమేష్‌చందర్,సత్తూర్ అశోక్‌గౌడ్, రామాస్వామిగౌడ్,మండి ఆటోవెంకటయ్య,మాలవెంకటేష్ పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ఉద్యమిస్తాం

**■ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బార్**

**పాన్‌గల్ జనవరి 6 ప్రభాతవార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి జబ్బార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనిసిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభు త్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు.అధికారం వచ్చి సంవత్సరం గడిచిన ప్రజలసమస్యలను గాలికి వదిలేసి వ్యక్తి వ్యక్తిగతంగాపనులకి పరిమితమయ్యారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలు వ్యవసాయ కార్మికులు రైతులు సామాజిక వర్గాలప్రజలు వివిధ సమస్యలతో సతమత అవుతున్నారని అన్నారు.ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ కార్యక్రమంలో సిపిఎంమండల కార్యదర్శి బాల్యానాయక్ ,నాయకులు జమ్ములయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు నిర్మించాలని వినతి

**వెల్దండ, జనవరి 6 ప్రభాతవార్త:** వెల్దండ మండలంలోని రాచూరు నుండి వెల్దండ మండల కేంద్రానికి బీటీ రహదారిని నిర్మించాలని ప్రజావాణిలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్‌కు గ్రామ ప్రజలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాచూరు నుండి వెల్దండకు బిటి రహదారి లేక గ్రామస్తులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల సౌలభ్యర్థం బిటి రోడ్డు నిర్మించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో గ్రామస్తులు సురేష్ రెడ్డి, ప్రేమ్, గణేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## పశు వైద్య శిబిరం విజయవంతం

**వెల్దండ, జనవరి 6 ప్రభాతవార్త:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా పశువైద్యాధికారి జీవి రమేష్, డాక్టర్ శ్యాంసుందర్ ఆధ్వర్యంలో పశువులను పరీక్షించారు. శిబిరంలో గర్భకోశ సంబంధిత వ్యాధులు ఎదకురాని పశువులకు మందులను అందించారు. రైతులకు పలు జాగ్రత్తలు సూచనలు అందించారు. కార్యక్రమంలో విజయ డైరీ అధ్యక్షులు కూన దశరథం, రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ గోరటి శ్రీనివాసులు, చక్రవర్తి గౌడ్, వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి,పనిందర్‌రెడ్డి,గోపాల మిత్రులు బాలు, మొగులయ్య, సాయిబాబా విజయేందర్మ, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## పాఠశాల స్థాయిలోనే సాంకేతికను ప్రోత్సహించడమే లక్ష్యం

**వెల్దండ, జనవరి6 ప్రభాతవార్త:** పాఠశాల స్థాయిలోనే శాస్త్ర సాంకేతికను ప్రోత్సహించడం, యువ ప్రతిభను పొందించడానికి ఇటువంటి కార్యక్రమాలను తీసుకొస్తున్నామని ఏదోద్వాజ ఫౌండర్ సీఈవో మధులాష్ తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతనవందేమాతరం ఫౌండేషన్ సహకారంతో కలాం స్ఫూర్తి యాత్ర ద్వారా తీసుకొచ్చిన ప్రత్యేక వాహనం ఏదోద్వాజలో సమకూర్చిన భవిష్యత్తులో నిర్వహించే సాంకేతిక విజ్ఞాన సదస్సు రోబోటెక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, త్రీడీ ప్రింటింగ్స్, సౌర మండల దృశ్యాలు,ఎలక్ట్రా,స్టార్టిక్ ఎలక్ట్రిసిలవాటి మీద ప్రయోగాత్మకంగా నిర్వహించి అత్యాధునిక టెక్నాలజీ గురించితో పాటు ఇతర గ్రహాల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు చిత్తరంజన్‌దాస్, అనిల్, వికాస్, ఏదోద్వాజ టీం సభ్యులు శ్రీజ, అర్చన, అజయ్‌రెడ్డి, దిలీప్‌కుమార్, రోహిత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

**పాన్‌గల్ జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మాందాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారుకు సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, గోవర్ధన్ సాగర్ తాజా మాజీ సర్పంచ్ జయ రాములు సాగర్‌లు అందజేశారు. గ్రామానికి చెందిన చింతం బాలకిష్టమ్మ అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 22 వేల చెక్కును లబ్ధిదారుకు అందజేశారు. చెక్కు మంజూరుకు కృషిచేసిన రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లబ్ధిదారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అతిథి అధ్యాపక పోస్టుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

**మహబూబ్‌నగర్, జనవరి 6 ప్రభాతవార్త:** యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ మరియు పిజి కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికిగాను పిజి కోర్సులో బోధించడానికి తెలుగు ,జూవాలజీ ,సబ్జెక్ట్స్ మరియు డిగ్రీ కోరులో బోధించడానికి పొలిటికల్ సైన్స్ (ఉర్దూ మీడియం) సబ్జెక్టులలో అతిథి అధ్యాపకుల (గెస్ట్‌ఫ్యాకల్టీ)కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ అమీనా ముంతాజ్ తెలిపారు. అభ్యర్థులు పీజీలో (పోస్ట్ గ్రాడ్యుయే షన్)లో సంబంధిత సబ్జెక్టులో 55శాతం మార్కులు,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నెట్, స్లెట్, సెట్, పిహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. పై సబ్జెక్టులకు దరఖాస్తు చేసుకునేవారు,అన్ని సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో 08012025 (బుధ వారం) సాయంత్రం నాలుగుగంటల లోపు యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కార్యాలయం మహబూబ్‌నగర్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో, 9వ తేదీ గురువారం ఉదయం 11:00 గంటలకు యన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష) హాజరు కావాలని, కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అమీనా ముంతాజ్ తెలియజేసారు.

## పంట పొలాలకు నీటి విడుదల

**దన్వాడ, జనవరి6 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడలో సోమవారం పెద్ద చెరువు నుంచి పంట పొలాలకు నీటి విడుదల చేశారు. తూముకు ప్రత్యేక పూజాలు నిర్వహించి యాసంగి పంటకు నీటిని విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులతో పాటుగా నారాయణపేట మార్కెట్ యాడ్ డైరెక్టర్లు జట్రం లక్ష్మయ్యగౌడ్, నీరటి రాంచంద్రయ్య ముదిరాజ్, చీరాల సుధాకర్‌రెడ్డి కందనూర్ రహమాన్, చిట్టెం రాఘవేందర్రెడ్డి, సురేందర్‌గౌడ్, అలుగుమీది భాస్కర్, ముసిరిగారి నర్సింలు,షాకిర్ హుస్సేన్,నందరాజు,కోతి రాజుతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల నిరసన

**మద్దూర్,జనవరి6 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరానికి రూ.7,500ల చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిఆర్ఎస్ కొత్తపల్లి మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గార్లపాడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

**మండల జేఏసీ కన్వీనర్ వెంకట్రాంరెడ్డి**

**కోయిలకొండ, జనవరి 6 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలోపు మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలం గా ప్రకటించాలని మండల జేఏసీ కన్వీనర్ వెంకట్రాంరెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి విజ్ఞప్తి చేశారు. మండల సాధన కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి కన్వీనర్ వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు గార్లపాడు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాల్సిందేనని ఆయన అన్నారు. గార్లపాడు గ్రామం మండలం కావాలని గార్లపాడు గ్రామ చుట్టూ గల 10 గ్రామాలు సంఘీభావం తెలపడం జరిగిందన్నారు. అన్ని అర్హతలు గల గార్లపాడు గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ప్రజా ప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి నేతలు దమ్మాయపల్లి వెంకటేష్, జంగం ఆంజనేయులు, ఊదరి రవి, అంజి, గాజుల మొగులయ్య, చంద్రాస్ పల్లి వెంకటేష్, రాములు, ఎల్ల స్వామి, రవి, మేస్త్రి వెంకటయ్య, చంద్రయ్య, రాములు, రమేష్, శ్రీనివాస్ గౌడ్, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## జల్సాలకి అలవాటు పడి

# బ్యాంకులకు కన్నాలు

◆ అనుకున్నదొకటి జరిగింది మరొకటి..తీరా చూస్తే పోలీసులకు చిక్కి కటకటాల పాలు

◆ దొంగతనం చేసి పట్టుబడ్డ నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, నిందితులను మీడియా ఎదుట ప్రవేశపెట్టిన పోలీసులు

**వనపర్తి క్రైమ్ జనవరి 6 ప్రభాతవార్త:** ఆధునిక సమాజంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతగాను అభివృద్ధి చెందుతూ ఉన్న దొంగల తీరు మాత్రం మారడం లేదు. గొప్పగా చదివిన విలాసవంతమైన జీవితం గడిపేందుకు దొంగతనాలకు పాల్పడుతున్న పరిస్థితి నెలకొంటుంది. అయితే వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలో బ్యాంక్‌కు కన్నం వేసిన దొంగలను పోలీసు యంత్రాంగం చాకచక్యంగా పట్టుకున్నారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొంగతనాలకు పాల్పడ్డ దొంగలను మీడియా ఎదుట వారి వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 27న అమరచింతలో ఉన్న యూనియన్ బ్యాంక్ పని వేళలు ముగిసిన తర్వాత బ్యాంకులో పని చేస్తున్నటువంటి సబ్ మేనేజర్ సతీష్ తన సిబ్బందితో కలిసి అదే రోజు రాత్రి 7:30 గంటల సమయంలో బ్యాంకును మూసి తాళాలు వేసి వెళ్లారు. తర్వాత రెండు రోజులు అనగా తేదీ.28, 29 వరుసగా రెండు రోజులు బ్యాంకులకు సెలవులు రావడంతో బ్యాంకు తెరవలేదు. తర్వాత 30 రోజు ఉదయం 09:45 నిమిషాలకు మేనేజర్‌తన సిబ్బందితో కలిసి బ్యాంకు తెరిచి లోపలికి వెళ్లి చూడగా బ్యాంకు యొక్క స్ట్రాంగ్ రూమ్ హ్యాండిల్ విరిగిపోయి పక్కన పడి ఉన్నది. సీసీ కెమెరాలు సంబంధించిన డివిఆర్ యొక్క వైర్లు కత్తిరించి ఉన్నాయి డివిఆర్ కనిపించలేదు. తర్వాత బ్యాంకులో బాత్రూం పక్కన ఉన్న కిటికి అద్దాలు పగలగొట్టి కిటికీ ఉన్నటువంటి ఐరన్ గ్రిల్స్ ఊడిపోయి ఉన్నాయి. బ్యాంకు స్ట్రాంగ్ రూమును తెరిచి చూడగా స్ట్రాంగ్ రూంలో ఉన్నటువంటి నగదు గాని, బంగారు ఆభరణాలు గాని, డాక్యుమెంట్స్ గాని పోలేదు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రిసమయంలో బ్యాంకు యొక్క కిటికీ అద్దాలు, గ్రిల్స్ పగలగొట్టి బ్యాంకు లోనికి ప్రవేశించి స్ట్రాంగ్ రూము యొక్క హ్యాండిల్ విరగొట్టి దొంగతనం చేయడానికి ప్రయత్నం చేశారని గుర్తించారు సీసీ కెమెరాల యొక్క డివిఆర్‌ను ఎత్తుకెళ్లడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు నిందితురాలి వివరాలు ఉన్నత చదువు చదివిన పసుల అంకిత, బీటెక్ చదువుకున్నది. పెళ్ళికి ముందు 2019వ సంవత్సరంలో, తనకు సౌత్ సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్ నందు టికెట్ కౌంటర్ మేనేజర్ జాబ్ ఇప్పిస్తానని చెప్పి ఒక వ్యక్తి సాయి నివాస్ మోసం చేసి 5 లక్షలు తీసుకున్నాడు కానీ ఎటువంటి జాబ్ఇవ్వలేదు, మోసపోయానని గ్రహించి జాబ్ ప్రవేట్ చేసుకుంటూ ఉండేది. ఆ తర్వాత తనకు తన జీతం డబ్బులు జల్సాలకు సరిపోవడం లేదు అని ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే దుర్దేశంతో తాను ఎలాగ మోసపోయిందో అలాగే, సౌత్ సెంట్రల్ రైల్వే డిపార్ట్మెంట్‌లో టికెట్ కౌంటర్ మేనేజర్ జాబ్ ఇప్పిస్తానని చెప్పి గద్వాల చెందిన ముగ్గురు వ్యక్తుల నుండి 18 లక్షల రూపాయలు ఒక్కరి నుండి 6 లక్షలు తీసుకొని అ డబ్బులను ఆమె జల్సాలకు ఉపయోగించి గోవా,బెంగళూరు టూర్ తిరిగి ఖర్చు చేసింది. ఆ తర్వాత 2022లో రాచాల జగదీశ్వర్‌రెడ్డిని వివాహం చేసుకున్నది. అయితే తన భర్తకు కొత్తగా ఇంటి నిర్మాణంకుపెళ్లికి అప్పులు అయినవి. గత నవంబర్ 2024 నెలలో, గతంలో మోసం చేసిన ముగ్గురు వ్యక్తు లు గద్వాల పట్టణ అయిజా పోలీస్ స్టేషన్‌లలో, పసుల అంకిత జాబ్ ఇప్పిస్తానని మోసం చేసిందని కేసు పెట్టగా, అది తెలిసి ఆమె, తన భర్త రాచాల జగదీశ్వర్ రెడ్డి దగ్గరికి వచ్చి నేను తప్పు చేశాను, ఎలాగైనా అట్టి డబ్బులు చెల్లించమని తన భర్తని కోరగా, అందుకు తనభర్త ఒప్పుకుని వారికి డబ్బులు తిరిగి ఇస్తానని మాట్లాడుకున్నారు.ఆ తరువాత వారికి డబ్బులు ఎలాగా తిరిగి ఇవ్వలి, తన యొక్క అప్పులు ఎలా తీర్చాలి అని ఆలోచించి, వారికిడబ్బులు తిరిగిఇవ్వాలంటే ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, బ్యాంక్‌లో అయితే అధికంగా డబ్బులు ఉంటాయి అని అనుకోని, పసుల అంకిత తన భర్త జగదీశ్వర్‌రెడ్డిలు కలసి రాచాల బాస్కర్‌రెడ్డి, మందనాగరాజు,గణేష్‌లకు కూడా డబ్బు ఆశ చూపించి వారిని ఒప్పించి, వారు ముందే వేసుకున్న పథకం ప్రకారం, పసుల అంకిత యొక్క క్రెటా కార్ నం టిఎస్ 33 హెచ్ 2847కారులో గద్వాల,నారాయణపేట, మరికల్, ప్రాంతాలలో ఉన్న బ్యాంకులలో దొంగతనం చేయడానికి వెళ్లి అక్కడ వీలుపడనందున, డిసెంబర్ 27రోజు రాత్రి సమయంలో అమరచింత మండలంలో ఉన్న యూనియన్ బ్యాంకులో దొంగతనం చేయాలని బ్యాంకు వెనకవైపు ఉన్న కిటికీ గ్రిల్స్ ఊడగొట్టి బ్యాంకు లోనికి ప్రవేశించి బ్యాంకు లాఖరుకు ఉన్న స్ట్రాంగ్ రూము డోర్‌ను వారు ముందుగా తెచ్చుకున్న గడ్డపార, మంకీ స్పానర్, ఐరన్ పైపులతో పగలగొట్టడానికి ప్రయత్నం చేయగా అది తెరుచుకోలేదు. వారి ప్రయత్నం విఫలం అయినందున, సీసీ కెమెరాల ద్వారా వాళ్లు దొరికిపోతామని అనుకొని సీసీ కెమెరాలకు ఉన్న డివిఆర్ ను వాళ్లు ఎత్తుకెళ్లారు. బ్యాంకులో ఉన్నటువంటి బంగారం,నగదు, ఎటువంటి డాక్యుమెంట్స్ వస్తువులు పోలేదని గమనించిన బ్యాంకు సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకు న్నపోలీసులు నేరస్తులను పట్టుకోవడానికి ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్ రావు పర్యవేక్షణలో, ఆత్మకూరు సిఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్, సిసిఎస్ సిబ్బంది అధ్వర్యంలో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి జనవరి 5న ఆదివారం మధ్యాహ్నం భగత్ సింగ్‌విగ్రహం వద్ద, మెయిన్‌రోడ్డు, అమంచింత పట్టణంలో వెహికిల్ చెకింగ్ చేస్తుండగా నేరస్తులు ఐదుగురు క్రెటా కారులో వెళ్తున్నవారిని అనుమానంతో ఆపడానికి ప్రయత్నించగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు వారిని పట్టుకొని వచ్చి అనుమానంతో ప్రశ్నించగా తాము చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు విచారణలో భాగంగా నిందితుల నుండి స్వాధీన పరచుకున్న సీసీ కెమెరాలకు ఉన్న, డివిఆర్ పోలీసులు స్వాధీన పరుచుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన ఆత్మకూర్ సిఐ శివకుమార్, అమరచింత ఎస్సై సురేష్, ఐటీ కోర్ కానిస్టేబుల్ మురళి, అమరచింత కానిస్టేబుళ్ల పర్వతాలు, అరవింద్, పురుషోత్తం,పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్‌తో ఎస్పీ ప్రత్యేకంగా అబినదించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీవీరా రెడ్డి, వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరారావ్,డిసిఆర్బి డిఎస్పీ ఉమా మహేశ్వరరావ్, సైబర్ క్రైండి ఎస్పీ రత్నం,స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, వనపర్తి సీఐ క్రిష్ణ, ఆత్మకూరు సీఐ శివకుమార్,కొత్తకోట సీఐ రాంబాబు,పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం.. రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం!

**గద్వాల జిలా కలెక్టర్ బి. ఎం. సంతోష్**

**గద్వాల జనవరి 6 ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలని జిల్లా కలెక్టర్ సంతోష్ అన్నారు. మన దేశంలో మోటారు వాహనాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయని నివారణ చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత మాసోత్సవాల కరపత్రాన్ని, వాల్ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ నవనాగరిక, ఆధునిక, వేగవంతమైన సమాజము కంప్యూటర్ యుగములో ప్రతి వ్యక్తికి మోటార్ వాహనము అవసరం తప్పనిసరి అయిందన్నారు. ప్రస్తుత పరిస్థితిని ఒకసారి గమనించినట్లుయితే ప్రతి ఒక్క కుటుంబం కనీసం రెండు వాహనములకు తక్కువగా కలిగి ఉన్నారన్నారు. ఈ రద్దీకి తగినంతగా మనము రహదారులను ఏర్పాటు చేసుకొనలేక పోవుచున్నాము అన్నారు. డిటిఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేటి వేగవంతమైన పోటీతత్వ సమాజంలో, మానవ తప్పిదం వలన, సరిపడినన్ని రహదారులు లేకపోవుట, మోటారు వాహనములను సరియైన కండిషన్లో ఉంచుకొనకపోవడం వలన,అతివేగంగా వాహనములను నడుపుట వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నా యాన్నారు. వాహన డ్రైవర్ల నిర్లక్ష్య వైఖరి వలన రహదారి పై ఇతర రహదారి వినియోగదారుల బాధ్యతా రహిత ప్రవర్తన, రహదారి నియమాలను, ట్రాఫిక్ సిగ్నల్సు సరిగా పాటిం చకపోవుట, అవగాహన లోపము వలన రహదారి ప్రమాదాలు ఎక్కువ అగుచున్నవి అన్నారు.మనదేశంలో దాదాపుగా ప్రతి సంవత్సరము 5 లక్షల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాగే మన తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా20 వేల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తే అందువల్ల 6వేల మంది వరకు చని పోతున్నారన్నారు.20వేల మంది తీవ్రంగా గాయపడుతున్నార న్నారు. ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదాల వలన, అవగాహన రాహిత్యం వల్ల, చిన్న చిన్న పొరపాట్ల వలన జరుగుతున్నాయన్నారు కాని రహదారులు వినియోగించువారు కొంచెం సహకరిస్తే ప్రమాదాలను చాలావరకు తగ్గించవచ్చు. ట్రాఫిక్ రూల్స్ ని పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం అన్నారు. అనే నినాదంతో ప్రస్తుత రహదారి భద్రతా మాసో త్సవం ఏర్పాటు చేయనైనదన్నారు. వాహనాల యజమానులు, డ్రైవర్లు, విద్యార్థులు, ఉద్యోగస్తులుఇతర ప్రజానీకము రహదారి భద్రాతా నియమాలను పాటించి ప్రమాదాలను నివారించాడానికి అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రాములు, ఎఓ రమేష్, జూనియర్‌అసిస్టెంట్ మొయిజ్,హోమ్‌గార్డ్‌గోవిందు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి చర్లకోల లక్ష్మారెడ్డి

**నవాబుపేట, జనవరి 6 ప్రభాతవార్త:** మండలం ప్రభాతవార్త 6 మండల పరిధిలోని కొల్లూరు గ్రామములో పూలే అంబేద్కర్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రివర్యులు చర్లకోల లక్ష్మారెడ్డి పాల్గొని పూలే అంబేద్కర్ల చిత్రపటాలకు పూలమాలతో సత్కరించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలని, గ్రామీణ ప్రాంతంలో క్రీడల్లో క్రీడాకారులు ఉంటారని వారిని వెలికి తీసే బాధ్యత గ్రామ పెద్దలదే అని లక్ష్మారెడ్డి అన్నారు. గ్రామాలలో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేసుకోవాలని ఎన్నికల తరువాత గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు కావాలని అన్నారు.క్రీడల గురించి సింగల్ విండో చైర్మన్ మాడెమోని నర్సింలు,ఆర్గనైజర్‌లు విస్లావత్ చందర్ నాయక్, మహమ్మద్ ఖాజా మైనోద్దీన్, మాజీ సర్పంచ్ లక్ష్మి నరసింహరాజులతో పాటు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంతయ్య, మాజీ సర్పంచ్ సౌజన్య, ఖాజామైనొద్దిన్, చందర్ నాయక్, రఘుగుప్త, నాయకులు ప్రతాప్ కూచూరు నాగిరెడ్డి వీర బోజాచారి,యాదయ్య, తాహేర్,బాల్‌రెడ్డి, మదన్ కుమార్, జైపాల్‌రెడ్డి, రుద్రారం రవి, డీలర్ నారాయణ, ఆర్గనైజర్లు వివిధ గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ కి దాదాపు 30 టీంలు పాల్గొంటున్నట్లు వాలీబాల్ ఆర్గనైజేషన్ తెలిపారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య

**◆దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గురుకుల ప్రిన్సిపాల్

**కొత్తకోట జనవరి6 ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాతో పాటు నాణ్యమైన భోజనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు.సోమవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని బాలిక సాంఘిక గురుకుల సంక్షేమ పాఠశాలలో ఆర్ఓ వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. పాఠశాలలోని సమస్యలు సోలార్ వాటర్ హీటర్ సిస్టం, లైబ్రరీకి సంబంధించిన మెటీరియల్, ఫర్నిచర్, సామాగ్రిని కావాలని అధ్యాపక బృందం ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో..ఎమ్మెల్యేస్పందించి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకిరెడ్డి పల్లి ఎన్ఆర్ఐ అమర్ రెడ్డి, కొన్నూరు శరత్ రెడ్డి వారి ద్వారా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా పాఠశాల నూతన భవనం కోసం విజ్ఞప్తి చేయగా ఆమడబాకుల వద్ద ప్రభుత్వ స్థలంలో నూతన పాఠశాల భవన నిర్మాణం కోసం త్వరలో ముఖ్యమంత్రిని కలిసి భవనం మంజూరు చేయిస్తానని తెలిపారు. తదనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందిగాఉన్న కూడా, విద్యార్థిని, విద్యార్థుల సమస్యలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని 40 శాతం డైట్ చార్జెస్ పెంచినట్లు, బాలికల ప్రత్యేక అవసరాల దృష్ట్యా కాస్మోటిక్ చార్జెస్ పెంచినట్లు చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థనుబ్రష్టు పట్టించిందని అన్నారు,కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో బాలికల పాఠశాలలు తరగతి గదులు, టాయిలెట్స్ లేక విద్యార్థినిలు గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అట్టి సమస్యను ఆనాడే గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న పాపన పోలేదని గత ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు, త్వరలో సంక్రాంతి తర్వాత పాఠశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,సీడీసీ చైర్మన్‌గొల్లబాబు, జిల్లా కార్యదర్శులు కృష్ణారెడ్డి, బోయోజ్, మండల అధ్యక్షులు బిచుపల్లి, శేఖర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, వేముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాల దరఖాస్తూ గడువు మార్చి 31 వరకు పొడగింపు

**గద్వాల జనవరి 6 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా యందు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ /ఎస్టీ/ బిసి /మైనారిటీ విద్యార్థుల నుండి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తులు సమర్పించు తేదీని మార్చి 31 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి బి. సరోజ ఒక ప్రకటనలో తెలిపారు. పోస్ట్ మెట్రిక్ చదువుతున్న ప్రస్తుత, రెన్యువల్ విద్యార్థులు తమ వివరాలను వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ విషయాన్ని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, ప్రైవేట్ కళాశాల యాజమాన్య ప్రతినిధులు తమ విద్యార్థుల వివరాలను నమోదు చేయించాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని ఎస్సీ విద్యార్థులకు సంబంధించిన దరఖాస్తు ఫారంలను నమోదు చేయుటకై ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్, ప్రైవేటు కళాశాల యాజమాన్యం తమ "డిజిటల్ కీ" జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గల ఈ.డి. ఎం సెక్షన్ నందు సంప్రదించి తీసుకోవలసిందిగా కోరారు.

## ఇద్దరు నిందితులకు 14 రోజులు రిమాండ్

**లింగాల, జనవరి 6 ప్రభాతవార్త:** లింగాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు రెండు వేర్వేరుగా దొంగతనం చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. మండలంలోని లింగాల మెయిల్ రోడ్డుపై ఉన్న గోపి మీసేవ దగ్గర దౌర్జన్యంగా డబ్బులు దొంగతనం చేసి, అదేవిధంగా సిలిండర్ గోడౌన్ దగ్గర వేరే వ్యక్తి జేబులో నుంచి సెల్ ఫోన్ ను దొంగతనం చేసిన లింగాల చెందిన అజయ్,తరుణ్ కుమార్,(కర్ణ )నుండి సెల్ ఫోన్లు రికవరి చేసి సోమవారం అచ్చంపేట మేజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా 14 రోజులు రిమాండ్ విధించి మహబూబ్ నగర్ జిల్లా జైలుకు తరలించినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

## ఉరివేసుకొని మహిళ మృతి

**పాన్‌గల్ జనవరి 6 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన బండి చంద్రకళ (32) ఆదివారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మృతురాలికి పిల్లలు కలగకపోవడంతో భర్త కుటుంబ సభ్యుల వేధింపులు భరించలేక మనస్థాపానికి గురై మృతి చెందడం జరిగిందన్నారు. కాగా కూతురి మృతి పై భర్త బంధువుల మీద అనుమానం ఉన్నట్టు మృతురాలి తల్లి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత : కేసు నమోదు

**ఖిల్లాఘణపురం జనవరి 6 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్కిమియన్పల్లి గ్రామంలో సోమవారం అదే గ్రామానికి చెందిన చిరుమర్తి మనమ్మ రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారని సమాచారం మేరకు స్థానిక పోలీసులు మూడు క్వింటాల్ బియ్యం స్వాధీనం చేసుకుని పౌరసరాపరాలశాఖ ఉప తహశీల్దార్ దుబ్బాక పరమేష్ కు సమాచారం అందించారు. బియ్యం స్వాధీనం చేసుకొని ఘణపూర్ గ్రామంలోని రేషన్ డీలర్ పరమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కొండశిలువ పట్టివేత

**కొత్తకోట జనవరి 6 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ సమీపంలో ఉన్న గుంపుగట్టు దగ్గర ఉన్న రామన్ పాడు పంపు హౌస్ పక్కన గల కెనాల్ లో గుర్తు తెలియని వ్యక్తులు వేసిన చేపల వలలో 8 అడుగుల, 11 కేజీల బరువు గల కొండచిలువ వలలో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న కొండచిలువ ను చూసిన రమేష్, సాగర్ స్నేక్స్ సొసైటీ వ్యవస్థాపకులు చీర్ల కృష్ణ సాగర్ కి సమాచారం ఇచ్చారు. వెంటనే పంప్ హౌస్ దగ్గరకు చేరుకొని వలలో చిక్కుకున్న కొండచిలువను బయటికి లాగి బిగ్గరగా చుట్టుకున్న తగ్గి వైర్లను బ్లేడు సహాయంతో కట్ చేసి సురక్షితంగా బంధించారు. అనంతరం కృష్ణసాగర్ మాట్లాడుతూ కొండ శిలువ పాములు చేపలు ఎక్కువగా తింటాయని వాటిని తినటానికే వచ్చిన కొండ శిలువ చేపల వలలో చిక్కుకుందని తెలిపారు. అకాబట్టి రైతులు సాంకేతికతను ఉపయోగిం చుకొని రసాయన మందులు పిచికారి చేయడం వలన అడవి పందుల బెడత నుంచి పంటలను రక్షించుకోవచ్చు అని కృష్ణ సాగర్ తెలిపారు.అనంతరం బంధించిన కొండ చిలువను ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, హు దూత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు మేఘన్న అభయ హస్తం

**పెబ్బేరు జనవరి 6 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల వైశాఖపూర్ గ్రామంలో గుడిసె చెన్నమ్మ వయస్సు 75 సంవత్సరాలు చాలా రోజులుగా అనారోగ్యం తో బాధ పడుతూ తుది శ్వాస వదిలారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కి తెలియచేయగా వెంటనే స్పందించి మేఘన్న చేయూత ద్వారా దహన సంస్కారాలకు గాను 5000/- రూపాయలు గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందిచడం జరిగింది. సహాయం స్వీకరించిన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి క్రిష్ణయ్య, న్యాయవాది కావలి గోవిందు నాయుడు,డాక్టర్ రంజాన్,గొల్ల రామకృష్ణ,మాజీ సర్పంచ్ వెంకటయ్య,ఆటో యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**నారాయణపేట టౌన్, జనవరి6 ప్రభాతవార్త:** రేషన్ బియ్యం వ్యాపారం చేస్తూ 20 క్వింటాళ్ల బియ్యం నిలువ ఉంచిన సమాచారం తెలుసుకున్న దామరగిద్ద టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడుల్లో పట్టుబడ్డాయి. అందుకు సంబంధించి వివరాలు ఇలాఉన్నాయి. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని సజ్జనాపూర్ గ్రామానికి చెందిన బిట్లపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తికి చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినందున పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్, దామరగిద్ద పోలీసులు దాడులు నిర్వహించి 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్ పంచనామా అనంతరం శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దామరగిద్ద ఎస్సై రాజు తెలిపారు.